www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 17, నవంబర్ 2024 పేజీలు: 04



## సాంస్కృతిక సారధి ఛైర్మన్‌గా

# వెన్నెల గద్దర్




## అర్హులైన కళాకారులందరికీ న్యాయం చేస్తాం..

- కాంగ్రెస్ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందనడానికి ఇదే నిదర్శనం..
- డాక్టర్ వెన్నెల గద్దర్

నేటి ఫోకస్ న్యూస్,
(సికింద్రాబాద్ కంటోన్మెంట్)-నవంబర్ 16:

2023 సాధారణ ఎన్నికలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా డాక్టర్ వెన్నెల గద్దర్‌కు, రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే, అది తక్కువ ఓట్లతో ఓటమి పాలైన వెన్నెలకు, తెలంగాణ రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకొని, వెన్నెల గద్దర్‌కు సంస్కృతిక సారథి ఛైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వెన్నెల గద్దర్‌కు సంస్కృతిక సారథి ఛైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజలు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గద్దర్ మిగతా 2లో..





## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి సంఘం, పట్నం మాణిక్యం ఫౌండేషన్ ధర్నా..

వివరాలు 02లో..



## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో

# ఎమ్మెల్యే వంశీకృష్ణ



అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ నవంబర్ 16:

యావత్ మాల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఏర్పాటుచేసిన బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న సందర్భంగా సభా ప్రాంగణంలో వద్ద ఏర్పాట్లను జన సమీకరణ పై స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేత తెలంగాణ రాష్ట్ర మాజీ ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే కలిసి ఏర్పాట్లను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యావత్ మాల్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ లు ఎమ్మెల్యేలు ఇప్పుడు వంశీకృష్ణ రాజేష్ రెడ్డి మెగా రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేటి ఫోకస్ న్యూస్

ఆదివారం 17, నవంబర్ 2024

# రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను అన్నివిధాలా ఆదుకోవాలి

- నేడు ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఉద్యమకారులకు ఆత్మీయ సన్మానం
- గ్రేటర్‌లో ఉండే ఉద్యమకారులందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయండి





**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్-నవంబర్ 16:**

తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఎంతోమంది పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కూకట్ పల్లి నియోజకవర్గ చైర్మన్ వాసు యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారులకు ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎంతో త్యాగం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణ ఉద్యమకారులను గౌరవించుకోవాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ తరపున ఉద్యమకారులకు ఆత్మీయ సన్మానం చేయనున్నట్లు వారు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని మల్లికార్జున బస్ స్టాప్ దగ్గర ఎస్.ఎన్.ఆర్ బంకిట్ హాల్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, తెలంగాణ ఉద్యమకారులు ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు, తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ లో ఉండే తెలంగాణ ఉద్యమకారులందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# శ్రీ రామాంజనేయ హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవ ఉత్సాహాలు





**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ నవంబర్ 16:**

నాగర్ కర్నూలు జిల్లా పదర మండలంలోని జ్యోతి నాయక్ తండ గ్రామపంచాయతీలోని నూతనంగా నిర్మించిన శ్రీ రామాంజనేయ హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవ ఉత్సాహాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా మొదటి రోజు స్వస్తి క్రోధినామ కార్తీక బహుళ విధి తేదీ 16 తారీకు నుండి ఉత్సవాలను ప్రారంభించారు అందులో భాగంగా మొదటి రోజు శ్రీ రామాంజనేయ హనుమాన్ విగ్రహాన్ని గ్రామస్తులందరూ కలిసి గ్రామ వీధుల్లో ఊరేగింపు చేయడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామంలో హనుమాన్ దీక్షలో ఉన్న హనుమాన్ స్వాములు ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్యపాత్ర వహించారు. ఈ కార్యక్రమానికి దివాహిక దీక్షలో వేద పండితులు శ్రీ మాముళ్ళ వెంకట శాస్త్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. అదేవిధంగా శ్రీ రామాంజనేయ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొనే అవకాశాలు ఉన్నాయి? అదేవిధంగా విగ్రహ ప్రతిష్ట రోజు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కూడా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు మరియు అదేవిధంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# హనుమాన్ నగర్‌లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-నవంబర్16:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో(8) వ వార్డులో హనుమాన్ నగర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా కన్య స్వామి దాకూరి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో శ్రీ సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ అయ్యప్ప మహా పడిపూజకు శ్రీ హనుమాన్ నగర్ కాలనీవాసులతో పాటు ఆయా గ్రామాల అయ్యప్ప మాలదార స్వాములు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామికి అభిషేకాలు. ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదశివపేట్ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్. గురుస్వాములు సుధాకర్. గౌనే శంకర్. రాంచందర్. యాదగిరి. క్రిష్ణ. శ్రీకాంత్ గౌడ్. సుభాష్. నర్సింహా రెడ్డి. కౌన్సిలర్ నాగరాజు గౌడ్.అనిల్. నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.



# సంస్కృతిక సారథి చైర్మన్‌గా వెన్నెల గద్దర్

(మొదటిపేజీ తరువాయి..)

అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. వెన్నెల గద్దర్, ఫోకస్ న్యూస్ రిపోర్టర్‌తో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సహకరించిన పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన కళాకారులు అందరికీ న్యాయం చేస్తానని తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి సంఘం, పట్నం మాణిక్యం ఫౌండేషన్ ధర్నా

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-నవంబర్16:**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో విద్యార్థుల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ బీసీ వి ద్యార్థి సంఘం, పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు, ఉంటుందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు సాయి భాష అన్నారు. పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. సదాశివపేట ఎంఆర్ఓ, ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. ప్రస్తు తం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని చెప్పారు. మూసీ ప్రక్షాళనకు కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం ఫీజు లు చెల్లించకపోవడం దారుణమన్నారు. వెంటనే రూ.7వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో స్కాలర్షిప్ రూ.20 వేలు ఇస్తున్నారు అలాగే కర్ణా టక రాష్ట్రంలో రూ.15వేలు ఇస్తున్నారు. ధనిక రాష్ట్రం అని చెప్పుకునే మన రాష్ట్రంలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. బీ సీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు రూ.20 వేల స్కాలర్షిప్ పెంచాలని ప్రభుత్వాన్ని సాయి బాషా, పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్య పరిష్కరించడానికి ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉన్నామని సాయిభాష, పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ గౌడ్, శ్రీవర్ధన్ గౌడ్,మహేష్ యాదవ్, హరి ప్రసాద్, జాంగిర్, శ్రీకాంత్, రోహిత్ గౌడ్, అరుణ్, బన్నీ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సిబ్బందికి పారితోషికాన్ని ప్రకటించాలి

### ఎస్టియూ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 16



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 6 నుండి ప్రారంభించిన కులగణన సర్వేలో విధులు నిర్వహిస్తున్న ఎన్యుమారేటర్లు,సూపర్వైజర్లు, సిబ్బందికి పారితోషికం విషయంలో ప్రభుత్వం స్పష్టమైన జీవో విడుదల చేసి సిబ్బందికి న్యాయం చేయాలని ఎస్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధకరాచారి డిమాండ్ చేశారు,శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల గణన సర్వేలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం పారితోషకం విషయంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు.సర్వే ప్రారంభమై పది రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు సిబ్బందికి పారితోషకం ఎంత ఇస్తారో జీవో రూపంలో విడుదల చేయకపోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన విషయంలో ఇప్పటివరకు ఎటువంటి జీవోను విడుదల చేయకపోవడం సరికాదన్నారు.గతంలో ప్రభుత్వాలు నిర్వహించిన సర్వేలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల హోదాను బట్టి పారితోషికాన్ని నిర్ణయిస్తూ ముందే జీవో విడుదల చేసేదని గుర్తు చేశారు. కుటుంబ సర్వే నిర్వాహణ లో క్షేత్రస్థాయిలో సిబ్బందికి అనేక ఇబ్బందులు కలుగుతున్నప్పటికీ సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నారని అన్నారు. ఒక్కొక్క కుటుంబానికి సుమారు అర్ధగంట సమయం పడుతుందని, దీంతో ఎన్యుమారేటర్లు ఎన్నో వేయ ప్రయాసలకు గురై విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం కులగనల సర్వే గడువును పొడిగించి ఎన్యూమారేటర్లపై ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తండాల చంద్రప్రకాష్ గౌడ్ రవి,రాజు,రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామాంజనేయ హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవ ఉత్సవాలు



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ నవంబర్ 16

నాగర్ కర్నూలు జిల్లా పదర మండలంలోని జ్యోతి నాయక్ తండ గ్రామపంచాయతీలోని నూతనంగా నిర్మించిన శ్రీ రామాంజనేయ హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవ ఉత్సాహాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా మొదటి రోజు స్వస్తి క్రోధినామ కార్తీక బహుళ విధి తేదీ 16 తారీకు నుండి ఉత్సవాలను ప్రారంభించారు అందులో భాగంగా మొదటి రోజు శ్రీ రామాంజనేయ హనుమాన్ విగ్రహాన్ని గ్రామస్తులందరూ కలిసి గ్రామ వీధుల్లో ఊరేగింపు చేయడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామంలో హనుమాన్ దీక్షలో ఉన్న హనుమాన్ స్వాములు ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్యపాత్ర వహించారు. ఈ కార్యక్రమానికి దివాహిక దీక్షలో వేద పండితులు శ్రీ మాముళ్ళ వెంకట శాస్త్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. అదేవిధంగా శ్రీ రామాంజనేయ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొనే అవకాశాలు ఉన్నాయి? అదేవిధంగా విగ్రహ ప్రతిష్ట రోజు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కూడా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు మరియు అదేవిధంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 16



గ్రూప్ 3, పరీక్షలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని అధికారులకు,సిబ్బంది గ్రూప్ 3 ,పరీక్షల నిర్వహణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేల విధులలో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరు.కావున ప్రజలు దీనిని గమనించి సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

# అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి 20వేల విరాళం వచ్చిన రెండో వార్డు కౌన్సిలర్

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ నవంబర్ 16



అచ్చంపేట పట్టణంలో రెండో వార్డ్ సాయి నగర్ లో వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు కార్తీక పౌర్ణమి సందర్భంగా వారి స్వగృహం నందు అయ్యప్ప ఆంజనేయ స్వాముల పడిపూజ నిర్వహించి పట్టణంలో ఉన్న అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములతో కలిసి పూజలు నిర్వహించి తధానంతరము స్వాములు అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగినది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం కోసం తన వంతు సహాయముగా 20వేల రూపాయలను చంద రూపంలో ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులకు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం రఘురాం, రాజు, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు,భక్తులు కాలనీవాసులు పాల్గొనడం జరిగినది.

# ఇనుగుర్తిలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలి : ఎంసిపిఐ జిల్లా నాయకుల వినతి

ఇనుగుర్తి(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 16



నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలంలో వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఎంసిపిఐ జిల్లా నాయకులు మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లు కోరారు. ఈ మేరకు ఇనుగుర్తి తహసిల్దార్ కార్యాలయంలో శనివారం వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సబ్బండవర్గాల పోరాట ఫలితంగా ఇనుగుర్తి మండలం ఆవిర్భవించిందని తెలిపారు. ఇట్టి నూతన మండలాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి మండలానికి అవసరమైన వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ఇదే దోరణిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తూ ఇనుగుర్తిలో రెవెన్యూ శాఖ కార్యాలయం తప్ప ఇతర శాఖల ఏర్పాటును చేయడంలేదని విమర్శించారు.ఇనుగుర్తిలో మండల ప్రజాపరిషత్, పోలీస్ స్టేషన్, విద్య తదితర శాఖలను, కార్యాలయాల భవనాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా 24 గంటలు సేవలందించే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సి)గా మార్చాలని అన్నారు. ఇనుగుర్తికి ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచాలని కోరారు. మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ శాఖలను ఏర్పాటు చేసి అధికారులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ పతాని, సపావత్ లింబా, నాగబెల్లి రఘు, బోళ్ళ అబ్బయ్య, వీరునాయక్ పాల్గొన్నారు.

# దమ్ము ధైర్యం ఉంటే బోర్డు సర్వీస్ ఛార్జీలు మంజూరు చేయండి

### కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలు విమర్శిస్తే ఖబర్దార్

### రాష్ట్ర ప్రభుత్వంతోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి సాధ్యం

### శాంసన్ రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాంసన్ రాజు ఫౌండేషన్ చైర్మన్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 16:



కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణకు దమ్ము ధైర్యం ఉంటే, బోర్డుకు కావలసిన సర్వీస్ చార్జీలలో కనీసం 100 కోట్ల అయినా తీసుకురావాలని, 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంసన్ రాజు అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 303 కోట్ల రూపాయలు కేటాయించినందుకు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశామని, శాంసన్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా శాంసన్ రాజు మాట్లాడుతూ... కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 3 సంవత్సరాలు నామినేటెడ్ సభ్యుడిగా ఉండి, నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశావని నిలదీశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను విమర్శిస్తే నీ బట్టలిప్పేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు శ్రీహరి, అడ్వకేట్ వినోద్, తీసిన్, స్మైల్, సెమీ, యాదగిరి, నరేష్, మంగళ్ నాగేష్, సంద్రపాటి నాగరాజు, ఇటిక గోపి, యూసుబి, జహంగీర్, గౌస్, రవ్ ద్దిన్, బాలరాజ్, అక్బర్, శ్రీనివాసులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా గ్రూప్-3 పరీక్షల ఏర్పాటు

**మొత్తం ఎనిమిది సెంటర్లు,3364 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు హాజరు కానున్న అభ్యర్థులు**

**బయోమెట్రిక్ విధానం,వేలిముద్రల సేకరణ ప్రక్రియ ఉన్నందున నిర్దేశించిన సమయానికి ముందే సెంటర్ల వద్దకు ముందస్తుగా అభ్యర్థులు చేరుకునేలా సమయపాలన పాటించాలి..**

**పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్**

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 16

పట్టణ కేంద్రంలోని గ్రూప్-3 పరీక్షలు ఈనెల 17,18 తేదీలలో పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశించిన ఆదేశాలు అనుసరించి శనివారం తొర్రూర్ డి.ఎస్.పి కృష్ణ కిషోర్,సీఐ జగదీష్,ఎస్సై ఉపేందర్ లతో కలిసి పట్టణ కేంద్రంలోని 8 పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ... తొర్రూర్ సర్కిల్ లోని 8 పరీక్షా కేంద్రాల్లో 3364 మంది అభ్యర్థులు హాజరవుతున్న సందర్భంగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో వారికి అవసరమైన ఫర్నిచర్,విద్యుత్ టాయిలెట్స్,డ్రింకింగ్ వాటర్ వంటి ఏర్పాట్లతో పాటు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి గ్రూప్ త్రీ పరీక్షలు సజావుగా జరిగేందుకు చీఫ్ సూపరిండెంట్లు ప్రతి సెంటర్ ను విజిట్ చేసి పరీక్షలు సజావుగా జరిగేందుకు ఆయా సెంటర్ల నిర్వాహకులు సహకరించాలని ఆదేశించారు.ఈ పరీక్షలు 17వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజు అయినా సోమవారం 18వ తేదీన మధ్యాహ్నం సెషన్ లో పరీక్ష ఉంటుందని పరీక్షల షెడ్యూల్ ను డి.ఎస్.పి కృష్ణ కిషోర్ తెలియజేశారు. ఈ పరీక్షా బయోమెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే ఆయా సెంటర్ల వద్దకు ముందస్తుగా చేరుకునేలా అభ్యర్థులు సమయపాలన పాటించాలని కోరారు. ఉదయం 9:30 గంటల వరకే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని,మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2:30 గంటల తర్వాత ఎవరిని లోనికి అనుమతించకూడదని, చీఫ్ సూపరింటెండెంట్ తప్ప మరెవ్వరికీ పరీక్ష కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ పుస్తకాలు,ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేసిన పిదప అభ్యర్థులను లోనికి వెళ్లేందుకు అనుమతించాలని ఆయా సెంటర్ల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## ఉమామహేశ్వర స్వామి దర్శించుకున్న డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ నవంబర్ 16

ఉమామహేశ్వర దైవ క్షేత్రాన్ని శనివారము డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా పాపనాసిలో పుణ్య స్థానాలు ఆచరించే స్వామివారి అభిషేకాలు పూజలు నిర్వహించారు తదానంతరం ఆలయ చైర్మన్ మాధవరెడ్డి శాలువాతో సత్కరించి అనంతరం అర్చకులు వేదామంత్రాలతో ఆశీర్వదించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాధవరెడ్డి ఈవో శ్రీనివాసులు,ప్రతాప్ రెడ్డి గాల్ రెడ్డి,ఆలయ డైరెక్టర్లు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష దీపోత్సవం

**ముత్యాలమ్మ ఆలయ ముఖద్వారం ఏర్పాటు**

**బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, ఆలయ కమిటీ చైర్మన్ జంపన్న ప్రతాప్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 16:



కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో లక్ష దీపోత్సవ కార్యక్రమని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరయ్యారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ... నూతనంగా ఆలయ ముఖద్వారాన్ని ఏర్పాటు చేసిన అనంతరం, స్థానిక ప్రజలు భక్తిశ్రద్ధలతో మహిళలు ఆలయ ప్రాంగణం లో దీపాలను వెలిగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య, కరణ్ సింగ్, కంపెల్లి శ్రీకాంత్, వరప్రసాద్, మహిళలు జి. లక్ష్మి, పద్మ, అనసూయ, మల్లమ్మ పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్టీసీ ఉద్యోగి,టీఎంయూ రాష్ట్ర నేత, గిరిజన నేత సభావత్ మోహన్ లాల్ మృతి

అచ్చంపేట నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి



అచ్చంపేట పట్టణంలోని ఇంద్రా నగర్ కాలనీలో నివాసం ఉంటున్న టి జి ఎస్ ఆర్ టి సి ఉద్యోగి మెకానిక్, ఆర్టీసీ టీఎంయూ రాష్ట్ర నేత సభావత్ మోహన్ లాల్ నాయక్ హఠాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగినది, ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి సిపిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వార్తావ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది. ఇదేవిధంగా గిరిజన నాయకులు, సంఘ నాయకులు,రాజకీయ నేతలు ఆర్టీసీ ఉద్యోగస్తులు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని పార్థవదేయాన్ని నివాళులర్పించడం జరిగినది, అదేవిధంగా మోహన్లాల్ నాయక్ గిరిజనుల సమస్యల పట్ల మరియు గిరిజన నాయకులు నిర్వహించే ముఖ్యమైన కార్యక్రమాల్లో తనవంతుగా సాయం చేస్తూ చురుకుగా పాల్గొనేవారు, ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరంగా ఉందని గిరిజన నాయకులు వారి ఆవేదనను వ్యక్తం పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం నాయకులు ఎస్ బిచ్చయ్య నాయక్, గిరిజన సేవా సంఘం అధ్యక్షులు లచ్చు నాయక్, మాజీ జెడ్పిటిసి మంత్రి నాయక్, దేశ్యానాయక్,శంకర్ నాయక్ రాములు నాయక్, ఆర్ దగ్గ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారు.

## చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో రైతు మృతి

పెద్ద వంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 16

చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై రైతు మృతి చెందిన ఘటన శనివారం మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం..... మండలంలోని వడ్డె కొత్తపల్లి గ్రామ శివారు లచ్చిరాం తండాకు చెందిన గుగులోతు శ్రీను (50) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం గ్రామ శివారులోని పెద్ద చెరువు సమీప అలుగులో విద్యుత్ సహాయంతో చేపలు పట్టేందుకు వెళ్లాడు. చేపలు పడుతుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు వచ్చి చూసే వరకే



అప్పటికే మృతి చెందాడు. గుగులోతు శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తొర్రూరు ఆసుపత్రికి తరలించారు.

## లింగాల మండలంలోని వివిధ గ్రామాలలో ఐకేపీ ద్వారా వరి కొనుగోలు కేంద్రా లను ప్రారంభించిన డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 16

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కొరకు ప్రజా ప్రభుత్వంలో ఐకెపి కేంద్రాల ద్వారా వారి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచించడంతో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో లింగాల మండలంలోని వివిధ గ్రామాలలో ఐకెపి సింగిల్ విండో కేంద్రాల ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసే విధానం చేయడానికి డిస్



ఇస్ సి బి చైర్మన్ మామిళ్ల విశ్వ వర్ధన్ రెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు మేలు కోరే ప్రభుత్వం ఈ తెలుగు రాష్ట్ర చరిత్రలోనే లేనివిధంగా రుణమాఫీ అందే విధంగా ఓట్ల కొనుగోలు బోనస్ ఇవ్వడము రైతు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించడం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి స్వయాన రైతు కావున రైతులను నష్టాలకు గురి కాకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని సూచించడం జరిగింది. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వ్యవసాయ సహకార సంఘాల బలాపేతం కొరకు తమ వంతు కృషి చేయడం జరుగుతుందనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బేరం మాధవరెడ్డి లింగాల మండల్ సింగిల్ విండో చైర్మన్ హనుమంత్ రెడ్డి, లింగాల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామ నాగేశ్వరరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుడ్డయ్య కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వివిధ గ్రామ అధ్యక్షులు, సింగిల్ విండో మరియు వ్యవసాయ శాఖ ఐకెపి అధికారులు రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.